# Global Technology Summit 2022 (November 29 – December 01, 2022)

November 28, 2022

## ప్రపంచ టెక్నాలజీ సదస్సు 2022 (నవంబర్ 29–డిసెంబర్ 01, 2022)

నవంబర్ 28, 2022

జియోటెక్నాలజీపై భారత్ ఏటా ప్రపంచ టెక్నాలజీ సదస్సు (జీటీఎస్)ను ఫ్లాగ్‌షిప్ కార్యక్రమంగా నిర్వహిస్తోంది. 2016 నుండి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు కార్నెగీ ఇండియా కలిసి సంయుక్తంగా దీన్ని వార్షికంగా నిర్వహిస్తున్నాయి.

జీటీఎస్ 7వ విడత సదస్సు న్యూఢిల్లీలో 2022 నవంబర్ 29 నుండి డిసెంబర్ 01 వరకు హైబ్రిడ్ విధానంలో నిర్వహించబడుతుంది. 'టెక్నాలజీకి సంబంధించి భౌగోళిక రాజకీయాంశాలు' అనే థీమ్‌పై ఈ ఏడాది సదస్సు జరుగుతుంది.

మూడు రోజుల పాటు జరిగే సదస్సులో టెక్నాలజీ, ప్రభుత్వ, భద్రత, అంతరిక్షం, స్టార్టప్స్, డేటా, న్యాయశాస్త్రం, ప్రజారోగ్యం, వాతావరణ మార్పులు, విద్యా రంగం, ఆర్థిక రంగం మొదలైన విభాగాల్లో పేరొందిన ప్రపంచ ప్రముఖులు పాల్గొంటారు. ఇందులో టెక్నాలజీ మరియు దాని భవిష్యత్తు గురించి: సాంకేతికతలతో ప్రయోజనాలు మరియు సవాళ్లు, సుస్థిరత్వం, టెక్నాలజీ విభాగంలో వర్ధమాన భౌగోళిక రాజకీయాలు, అభివృద్ధిలో డేటా పాత్ర, జీ20 అధ్యక్ష హోదాలో భారత్ చేపట్టదగిన చర్యలు తదితర కీలక అంశాలపై చర్చిస్తారు.

జీటీఎస్ 2022లో 100 మందికి పైగా వక్తలు పాల్గొంటారు. 50+ ప్యానెల్ చర్చాలు, పుస్తకావిష్కరణలు, ఇంకా ఇతర కార్యక్రమాలు ఉంటాయి. అమెరికా, సింగపూర్, జపాన్, నైజీరియా, బ్రెజిల్, భూటాన్, యూరోపియన్ యూనియన్‌తో పాటు ఇతర దేశాలకు చెందిన పలువురు మంత్రులు, సీనియర్ ప్రభుత్వాధికారులు కూడా ఇందులో పాల్గొంటారు.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ నేతృత్వంలో భౌగోళిక-డిజిటల్ అంశాలు మరియు వాటి ప్రభావాలపై చర్చాగోష్టి ఉంటుంది.

సదస్సులో పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా 5,000 మంది పైగా నమోదు చేసుకున్నారు. వేల మంది జీటీఎస్ వెబ్‌సైట్‌కు యాక్సెస్ పొందారు. జీటీఎస్ సదస్సు వెబ్‌సైట్ మరియు కార్నెగీ ఇండియాకు చెందిన

YouTube మరియు ఇతర సోషల్ మీడియా పేజీల ద్వారా చర్చా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారు.

అజెండా మరియు వక్తల వివరాలతో పాటు సదస్సు గురించి మరింత సమాచారం పొందేందుకు, వర్చువల్‌గా పాల్గొనడం కోసం నమోదు చేసుకునేందుకు, దయచేసి సదస్సు ప్లాట్‌ఫామ్: www.gts2022.com ను సందర్శించండి.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 28, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.